891) కేదారగౌళ

ప॥ ఏటికి పరాకు సేసేవిప్పుడునీవు। మాటలాడి ఇకనైన మన్నించరాదా॥

చ॥ చిమ్ము చూపులను జూచి చేతికిచ్చి పూబంతి। కొమ్మ నీకునిదె అందుకొనరాదా।
ఉమ్మగిల చెమరించి ఊరక నీవుండగాను। ఇమ్మచ్చి తొడమీదట నిడుకొనరాదా॥

చ॥ వినయాన నీకుమొక్కి విందు చెప్పవచ్చె చెలి। గునియక యిట్టె ఇయ్యకొనరాదా।
నినుపు నిట్టూర్పునించీ నీవు గుట్టుతోనుండగ। చనవిచ్చి చెక్కునొక్కి సమ్మతించరాదా।

చ॥ కొంగువట్టి పానుపుపై కూర్చుండబెట్టి నిన్ను। ఇంగితమెరిగి మోవి నియ్యరాదా।
చెంగలించిరతిగూడి శ్రీవేంకటేశ మెప్పించె। నంగన నెప్పుడు నిట్టె ఆదరించరాదా॥